ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక
బుధవారం,
ఆగస్టు 21, 2024
సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

చెయ్యి వేస్తే చెప్పుతెగుడే!

కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం తీవ్ర వ్యాఖ్యలు

చేతనైతే రాజీవ్ విగ్రహం మీద చెయ్యి పెట్టండి.. చెప్పు తెగకపోతే చూస్తా

నీకు ఇప్పుడు తెలంగాణ తల్లి గుర్తుకొచ్చిందా? ఇన్నిరోజులు గాడిదలేమైనా కాసినవా?

త్వరలోనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే బాధ్యత తీసుకుటాం: సీఎం

హైదరాబాద్: 'దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్‌గాంధీ తన ప్రాణాలను సైతం త్యాగం చేశారు. ఆయన సతీమణి సోనియాగాంధీతోనే 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర కల సాకారమయింది. రాజీవ్ విగ్రహాన్ని సచివాలయం ముందు పెడతామని మేం చెపితే ఒక సన్నాసి అధికారంలోకి రాగానే తొలగిస్తాం అంటున్నాడు. నీ అయ్య విగ్రహం కోసం దేశం కోసం ప్రాణమిచ్చిన రాజీవ్‌గాంధీ విగ్రహం తీసేస్తావా? నీకు మళ్లీ అధికారమనేది కలలో మాట. రాజీవ్‌గాంధీ విగ్రహం తీస్తా అని మాట్లాడుతావా? చింతమడకకు పోతవు బిడ్డా.. రాజీవ్ విగ్రహం దగ్గరకు పోతే వీపు చింతపండు అయితది. రాజీవ్‌గాంధీ విగ్రహం తీయడానికి నువ్వు ఎప్పుడొస్తవో తారీఖు చెప్పు. మా జగ్గన్నకు చెప్తా.. ఆయన వచ్చి అక్కడ ఉంటడు.

వైద్యుల భద్రతకు టాస్క్‌ఫోర్స్!

తొమ్మిది మంది సభ్యులతో ఏర్పాటు

3 వారాల్లో మధ్యంతర, 2 నెలల్లో పూర్తి నివేదిక

కోల్‌కతా హత్యాచార కేసుపై సుప్రీంకోర్టు ఆదేశం

మీ భద్రతపై మాది భరోసా.. మమ్మల్ని నమ్మండి ప్లీజ్

వైద్యులకు అత్యున్నత న్యాయస్థానం పిలుపు

నేరస్థుడు పశువులా వ్యవహరించాడు..

హత్యాచార ఘటన భయానకమంటూ వ్యాఖ్యలు!

టాస్క్‌ఫోర్స్‌లో ఏఐజీ సీఎండీ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి

బడిలో చిన్నారులపై లైంగికదాడి

మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో ఘటన

స్థానికుల ఆగ్రహం.. పాఠశాల ధ్వంసం, రైల్ రోకో

న్యూఢిల్లీ: ఆస్పత్రుల్లో వైద్యుల భద్రత కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యులతో కూడిన జాతీయ టాస్క్‌ఫోర్స్ (ఎన్‌టీఎఫ్)ను ఏర్పాటు చేసింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో తీవ్ర సంచలనం సృష్టించిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసును సుమోటోగా స్వీకరిస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

రోజంతా ముంచెత్తిన వాన

2లో

స్నేహశీలి మృదు స్వభావి
టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి
గుండు
ముత్తయ్య గౌడ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు...

టియుడబ్ల్యూజే
రాష్ట్ర కార్యదర్శి
గుండు
ముత్తయ్య గౌడ్

బద్దుల
మురళి కృష్ణ యాదవ్
కన్వీనర్, మునుగోడు నియోజకవర్గం,
బీసీ రాజ్యాధికార సాధన సమితి,
ప్రధాన కార్యదర్శి, బి కే యాదవ్ ఫౌండేషన్

చెయ్యి వేస్తే చెప్పుతెగుడే!

అప్పుడు తెలుస్తది బిడ్డా నీకు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకుంటే ఏమయితదో? ఎవడైనా చేతనైతే రాజీవ్‌గాంధీ విగ్రహం మీద చెయ్యి పెట్టండి బిడ్డా.. చెప్పు తెగకపోతే చూస్తా నేను..' అని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని, వేల కోట్ల రూపాయలు సంపాదించుకుని, ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న సన్నాసుల విగ్రహం ఒకవేళ సచివాలయం ముందు పెడితే ఇప్పటి పిల్లలకు ఎవరిని ఆదర్శంగా చూపిస్తారని ప్రశ్నించారు. పొద్దున్నుంచి రాత్రి వరకు తాగి ఫామ్‌హౌస్‌లో పొర్లాడే కేసీఆర్ విగ్రహం సచివాలయం ముందు ఉండాలా? దేశం కోసం ప్రాణత్యాగం చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహం ఉండాలా? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలని అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా సోమాజిగూడలోని ఆయన విగ్రహానికి రేవంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీ వి.హనుమంతరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు పరుష పదజాలంతో కౌంటర్ ఇచ్చారు. 'దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, దేశం కోసం ప్రాణాలిచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కుటుంబానికి చెందిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు అమరవీరుల స్తూపం పక్కన ఏర్పాటు చేయడమే సముచితం. పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయని సన్నాసులకు తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. అధికారం పోయినా వారికి బలుపు తగ్గలేదు. ఆ బలుపు అణగదీసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. రాజీవ్‌గాంధీ విగ్రహం తీసేస్తానన్న సన్నాసి బాధ ఏంటో కనుక్కుంటే.. అక్కడ వాళ్ల అయ్య విగ్రహం పెడదామని అనుకున్నాడని తెలిసింది. వాళ్లయ్య పొయ్యేదెప్పుడు? వీడు పెట్టేదెప్పుడు?..' అంటూ సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నీకు ఇప్పుడు తెలంగాణ తల్లి గుర్తుకొచ్చిందా? ఇన్నిరోజులు గాడిదలేమైనా కాసినవా? సచివాలయం బయట కాదు.. 2024 డిసెంబర్ 9 నాడు సచివాలయం లోపలే ఖచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే బాధ్యత మేం తీసుకుంటాం. అధికారం కోల్పోయి విచక్షణా రహితంగా, అసహనంతో అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ నుంచి సామాజిక బహిష్కరణ చేయాల్సి వస్తుంది. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగ విగ్రహం పెడితే తెలంగాణ వాళ్లందరూ దొంగలుగా తయారవుతారు. సచివాలయం ముందు దొంగలు, తాగుబోతులకు స్థానం లేదు. దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్‌గాంధీ. దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చింది, మహిళలకు రాజకీయ సాధికారత కల్పించి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసింది రాజీవ్‌గాంధీయే. త్వరలోనే పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో ఆయన విగ్రహాన్ని సచివాలయం ముందు ఏర్పాటు చేస్తాం..' అని రేవంత్ చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఐటీ రంగానికి పునాది వేసింది రాజీవ్‌గాంధీయేనని అన్నారు. హైదరాబాద్‌లో ఐటీ విస్తరణకు ఎవరు కృషి చేశారో.. విదేశాల్లో చదువుకున్నామని చెప్పుకునే వారికి, ఐటీ మినిస్టర్‌గా పనిచేశానని చెప్పుకునే వ్యక్తికి తెలియదా? అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేష్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం: సీఎం

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలతో కలిసి.. సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు.

రోజంతా ముంచెత్తిన వాన

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిశాయి. అయితే తెల్లవారు జామునుంచే గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయమై చెరువులను తలపించాయి. ఫలితంగా ఆయా రహదారుల్లో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలు కురుస్తాయనే ముందస్తు సమాచారంతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్%-% మల్కాజిగిరి జిల్లాల్లోని కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ముందస్తుగా సెలవు ప్రకటించాయి. హైదరాబాద్ సమీప జిల్లాలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఒకట్రెండు చోట్ల అతి భారీ వర్షాలు సైతం నమోదయ్యాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు లోటు వర్షపాతంలో ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు సమీప జిల్లాలకు ఈ వర్షంతో భారీ ఊరట దక్కింది. రాష్ట్రంలో 2.2 సెంటీమీటర్ల సగటు వర్షపాతం...ఉత్తర ప్రాంత జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవగా, దక్షిణ ప్రాంత జిల్లాల్లో ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. ఈ క్రమంలో మంగళవారం ఒక్కరోజే రాష్ట్రంలో 2.2 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 7.31 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రంలో 50.6 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, మంగళవారం నాటికి 58.27 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతం కంటే 15శాతం అధికంగా వానలు కురిసినట్టు ప్రణాళిక శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

గ్రామీణ రహదారులకు మహర్దశ: సీఎం

మార్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏం అవసరమో గుర్తిస్తాం.. సదుపాయాలు కల్పిస్తాం.ఒక ఇంటికి అవసరమైన విద్యుత్, గ్యాస్, టాయ్‌లెట్, నీటి కుళాయి వంటి వాటిని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. ఒక గ్రామానికి వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు, సిమెంట్‌రోడ్లు, తాగునీటి సరఫరా, ఘనవ్యర్థాల మేనేజ్‌మెంట్ కేంద్రాల వంటి సౌకర్యాలు కల్పించాలి.గ్రామం నుంచి సమీప ప్రాంతాల అనుసంధానం కోసం రోడ్లు, మార్కెట్ ప్లేస్‌లు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. వీటిని కూడా కనీస అవసరాలుగా గుర్తించి అందించేందుకు పంచాయతీరాజ్‌శాఖ సమగ్ర ప్రణాళికతో రానున్న రోజుల్లో పనిచేయాలి. జనవరి నుంచి 'జన్మభూమి 2.0'ను తిరిగి ప్రారంభిస్తున్నాం. గ్రామాల అభివృద్ధికి ముందుకొచ్చే వారితో కలిసి పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం' అని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాల్లో ఖర్చు చేయాల్సిన నిధులు దారిమళ్లించిందని... దీనివల్ల కనీస స్థాయిలోనూ మౌలిక సదుపాయాల కల్పన జరగలేదని సీఎం చెప్పారు. పంచాయతీరాజ్‌శాఖకు రావలసిన రూ.990 కోట్లను ఆర్థికశాఖ నుంచి ప్రస్తుతంవిడుదల చేస్తున్నామన్నారు.'గత ప్రభుత్వం అసమర్థతతో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే జల్‌జీవన్ మిషన్ పనుల్లో రాష్ట్రం 19వ స్థానానికి దిగజారిపోయింది. ఈ మిషన్ కోసం రాష్ట్ర వాటా కింద ఆర్థిక శాఖ నుంచి రూ.500 కోట్లు వెంటనే విడుదల చేస్తాం. కేంద్రమిచ్చే నిధులను సద్వినియోగం చేసుకుని ఇంటింటికీ తాగునీరు అందిస్తాం. ఎల్ఈడీ విద్యుత్ దీపాల కోసం రూ.482 కోట్ల చెల్లింపులు చేయాల్సి ఉందని.. గత ఐదేళ్లుగా ఆ నిధులు విడుదల చేయకపోవడం వల్ల కొత్త లైట్లు ఏర్పాటు, నిర్వహణ మూలన పడిందని అధికారులు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీల భవనాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని సూచించారు.త ప్రభుత్వ తీరు వల్ల మూలనబడిన ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాలను మళ్లీ ప్రారంభించాలన్నారు. ఎకో టూరిజం, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అడవుల్లో టూరిజం అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపిచ్చారు.23న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు: ఉపాధి పనులపై ఆయా గ్రామాల్లో ఈ నెల 23న తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అక్టోబరు 2 నుంచి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలన్నింటినీ తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2014-19 మధ్య ఎన్టీఆర్ జలసిరి కింద 32,693 బోర్లు వేసి పంపుసెట్లు బిగిస్తే.. గత ప్రభుత్వం కేవలం 2,580 పంపుసెట్లే ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో 10వేల కి.మీ డ్రెయిన్లు, 2,500 కి.మీ బీటీ రోడ్లు వేయాలని, 5 లక్షల పంటకుంటలు తవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అధికారులు వివరించారు. ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు.

సమూల మార్పులు తెస్తున్నాం: పవన్

పంచాయతీరాజ్ శాఖలో గత కొద్ది రోజుల్లో తీసుకున్న పలు నిర్ణయాలను, సంస్కరణలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలో వివరించారు. గ్రామాల ముఖచిత్రం మార్చడంలో కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని..నేడు మళ్లీ నిధులు, కొత్త విధానాల ద్వారా గ్రామాల్లో సమూల మార్పులు తీసుకొస్తామని తెలిపారు. సమావేశంలో పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, డైరెక్టర్ కృష్ణతేజ, అదనపు కమిషనర్ సుధాకర్‌రావు, స్వచ్ఛాంధ్ర సీఈవో గంధం చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ టాయిలెట్‌లో చిన్నారులపై దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వందలాది మంది తల్లిదండ్రులు, ప్రజలు దాదాపు ఎనిమిది గంటల పాటు థానే జిల్లా బద్లాపూర్ రైల్వే స్టేషన్‌లో పట్టాలపై బైఠాయించారు. రైళ్ల రాకపోకలను అడ్డుకోవద్దని, రైల్వే ట్రాక్‌లను ఖాళీ చేయాలని ప్రభుత్వం ఎంత విజ్ఞప్తి చేసినా లెక్కచేయకుండా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఆందోళన కొనసాగించారు. బాధిత బాలికలకు న్యాయం చేయాలని, అరెస్టు చేసిన నిందితుడిని ఉరి తీయాల్సిందేనంటూ నినదించారు. 'హ్యాంగ్... హ్యాంగ్' నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోయింది. ఈ ఆందోళనతో అంబర్‌నాథ్-కర్జత్ సెక్షన్‌లో లోకల్ రైళ్లు నిలిచిపోయాయి. 15 దూర ప్రాంత రైళ్లను దారి మళ్లించారు. వారిని శాంతింపజేసేందుకు మధ్యాహ్నం మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదులను తీసుకోవడంతో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేశామని, నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిరసనకారుల డిమాండ్లకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. రైళ్లు రద్దవ్వడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పినా ఆందోళనను విరమించలేదు. సాయంత్రం నిరసనకారులను ఖాళీ చేయించేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ప్రతిగా నిరసనకారులు రాళ్లు రువ్వారు. ఎట్టకేలకు 6.15 గంటల సమయంలో రైల్వే ట్రాక్‌ను క్లియర్ చేయగలిగారు. దాదాపు పది గంటల తర్వాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. రైల్ రోకోకు దిగడానికి ముందు మహిళలతో సహా వందలాది మంది నిరసనకారులు ఆ పాఠశాల వద్దకు వెళ్లారు. కొందరు పాఠశాల గేట్లను బద్దలుకొట్టి లోపలికి వెళ్లి.. తలుపులు, కిటికీలు, బెంచీలను విరగ్గొట్టారు.

ఎలక్ట్రానిక్ పరికరాలన్నీ రాష్ట్రంలో తయారవ్వాల్సిందే!

ఈ భేటీలో అధికారులిచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను పరిశీలిస్తూనే.. ఇంధన రంగంలో తీసుకురావలసిన చర్యలపై ఆయన స్పష్టత ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తేవాలని.. చార్జింగ్ పాయింట్ల ద్వారా వినియోగించే విద్యుత్ అందుబాటు ధరల్లో ఉండేలా విధానం రూపొందించాలని సూచించారు.



తొలిరోజే చెత్తను ఎత్తేస్తాం.. గుర్తు పెట్టుకో 'చీఫ్ మినిస్టర్': కేటీఆర్

నా మాటలు గుర్తు పెట్టుకో 'చీఫ్ మినిస్టర్'

సీఎం రేవంత్ వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్



హైదరాబాద్: 'నా మాటలు గుర్తు పెట్టుకో 'చీఫ్ మినిస్టర్'.. అధికారంలోకి వచ్చిన తొలిరోజే బీఆర్ అంబేద్కర్ సచివా లయం పరిసరాల్లో చెత్తను తొలగిస్తాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు విషయమై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఘాటుగా స్పందించారు. 'నీలాంటి ఢిల్లీ గులామ్‌లు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అర్థం చేసుకోలేరు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన సీఎం నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుంది. ఆయన మానసిక రుగ్మత నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా' అని కేటీఆర్ పేర్కొన్నారు.'నిజామాబాద్‌లో పోలీసుల వేధింపులు భరించలేక ఓ స్వీట్ షాపు యజమాని తన దుకాణం ముందు బ్యానర్ ఏర్పాటు చేశాడు. ఓ వైపు నిజామాబాద్‌లో పోలీసులు చిరు వ్యాపారులను వేధిస్తుంటే మరోవైపు వరంగల్‌లో ఓ ఏసీపీ రద్దీగా ఉండే రోడ్డుపై మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నాడు. కేక్ కట్ చేసి బాణసంచా పేల్చడంతో గాయపడిన నలుగురు అమాయక పౌరులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు..' అని కేటీఆర్ తెలిపారు. 'మహబూబాబాద్‌లో ఓ 17 ఏళ్ల బాలిక స్థానిక గూండా వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడింది. ఆసుపత్రిలో మూడురోజుల పాటు కొన ఊపిరితో కొట్లాడిన ఆ బాలిక తన సోదరులకు రాఖీ కట్టి కన్నుమూసింది. ఘటన జరిగి నాలుగు రోజులు కావస్తున్నా ఎలాంటి చర్యలు లేవు..' అని కేటీఆర్ మండిపడ్డారు.

వైద్యుల భద్రతకు టాస్క్‌ఫోర్స్!

టాస్క్‌ఫోర్స్‌లో హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి చోటు కల్పించింది. పని ప్రదేశాల్లో వైద్యులపై లైంగిక పరమైన హింసను నివారించేందుకు.. వైద్యులు, నర్సులకు భద్రత, గౌరవప్రదమైన పరిస్థితులు కల్పించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఎన్‌టీఎఫ్‌కు నిర్దేశించింది. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్, తన మధ్యంతర నివేదికను మూడు వారాల్లోగా.. పూర్తిస్థాయి నివేదికను రెండు నెలల్లోగా సమర్పించాలని ఆదేశించింది. టాస్క్‌ఫోర్స్‌కు కేంద్ర క్యాబినెట్, హెూంశాఖ, ఆరోగ్యశాఖ కార్యదర్శులు.. జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) చైర్‌పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రెసిడెంట్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారని ధర్మాసనం పేర్కొంది. వైద్యులపై భౌతికదాడులు, లైంగిక హింసకు సంబంధించి వైద్యసంస్థలు తమకు తాము ఎలాంటి నిబంధనలను రూపొందించుకోకపోవడం తీవ్ర ఆందోళనకరం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ?త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. వైద్యుల భద్రత కోసం చట్టాలు ఉన్నాయని.. అయితే అవి వ్యవస్థాగత సమస్య (సిస్టమెటిక్ ఇష్యూస)లను పరిష్కరించలేవు అని వ్యాఖ్యానించింది. పనిచేసే చోట వైద్యులకు భద్రతాలేమిపై సుప్రీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. క్షేత్రస్థాయిలో మార్పులు తెచ్చేందదుకు మరో అత్యాచారమో.. హత్యో జరిగేదాకా ఎదురుచూడకూడదు అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆర్జీ కర్ ఆస్పత్రిలో అత్యాచారం, హత్యకు గురైన జూనియర్ వైద్యురాలి పేర్లు, ఫొటోలు, వీడియోలను తక్షణమే సామాజిక మాధ్యమాల్లోంచి తొలగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హత్యాచార ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్న వైద్యులు.. ఆందోళనలను విరమించి, ఎప్పటిలాగే వైద్యసేవలు కొనసాగించాలని అప్పీలు చేసింది. వైద్యుల సమ్మెతో వైద్య సేవలు అందక రోగులు ఇబ్బందిపడుతున్నారని పేర్కొంది. "వైద్యుల భద్రతపై భరోసా కల్పించేందుకు మేం ఉన్నాం.. ప్లీజ్ మమ్మల్ని నమ్మండి" అని వైద్యులను ఉద్దేశించి పేర్కొంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఢిల్లీలోని ఆర్ఎంఎల్ ఆస్పత్రి వైద్యులు తమ సమ్మెకు ముగింపు పలికారు. జూనియర్ వైద్యురాలిపై హత్యాచార కేసును సుమోటోగా స్వీకరించడాన్ని రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ స్వాగతించింది. మరోవైపు.. ఆర్జీ కర్ ఆస్పత్రిలో ఆర్థిక అవకతవకలపై విచారణ జరిపేందుకు

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ

డెంగ్యూ మలేరియా నిర్మూలనకు నడుంబిగిద్దాం

GREATER HYDERABAD MUNCIPAL CORPORATI
URBAN MALARIA SCHEME
Kapra Circle - 01
ప్రపంచ దోమల దినోత్సవం
AUGUST - 20
WORLD MOSQUITO DAY
MOSQUITO CONTROL IS EVERYBODY RESPONSI

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు 20:ప్రపంచ దోమల దినోత్సవాన్ని పునస్కరించుకొని జీహెఎంసి ఎల్ బి నగర్ జోన్ కాప్రా సర్కిల్ ఎంటమలాజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా కాప్రా సర్కిల్ కార్యాలయం నుంచి రాదికా చౌరస్తా, ఈసీఐఎల్ మీదుగా దోమ కాటు వ్యాధుల నివారణ పై అవగాహనా ర్యాలీని కాప్రా సర్కిల్ ఉప కమీషనర్ ముకుంద రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంటమాలజి ఎఈ డి.రమేష్ మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ మిలిటరీ వైద్యుడు హైద్రాబాద్ లో గల బేగంపేట లో దోమల పై అనేక ప్రయోగాలు చేసి 1897లో ఆగస్ట్ 20వ తేదీన దోమల ద్వార మలేరియా వ్యాధి మనుషులకు వ్యాపిస్తుందిని తన ప్రయోగాల ద్వార ప్రపంచానికి తెలియజేశారు. ప్రయోగాలతో నోబెల్ బహుమతి కూడా లభించింది. ప్రతియేట ప్రపంచ దోమల దినోత్సవంగా ప్రపంచం నిర్వహించుకుంటారని ఏఈ రమేష్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం శానిటేషన్ విభాగం సిబ్బందిచే దోమలు అభివృద్ధి చెందుటకు అనుకూల పరిస్థితులు వాటి అభివృద్ధి నిరోధించుటకు కావలసిన చర్యలు,దోమల వలన వ్యాపించే వ్యాధులు,దోమకాటు భారీ నుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యలు,ఇంటి పరిసరాలలో వర్షపు నీరు లేదా ఇతర నీరు నిలవకుండా టైర్లు,పగిలిన కుండలు,పగిలిన బకెట్లు,కొబ్బరి చిప్పలు,లాంటి వాటిలో వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉంది కావున రెండు మూడు రోజులకు ఒకసారి నీటిని తొలగిస్తూ ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించవలసినదిగా దోమతెరలు వాడవలసినదిగా కిటికీలకు డోర్లకు మెష్ ఏర్పాటు చేసుకొని దోమల బారిన పడకుండా తద్వారా మలేరియా,డెంగ్యూ లాంటి ప్రాణాంతక విష జ్వరాల బారిన పడకుండా సీజనల్ డిసీజెస్ బారిన పడకుండా మనల్ని మనము కాపాడుకోవలసిందిగా సూచించారు.ఈ విషయాన్ని ఇరుగుపొరుగు వారికి స్నేహితులకు తెలియ చేయాలని ఎంటమాలజి ఎఈ రమేశ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జున,డిపిఓ దామోదర్ రెడ్డి,ఎంటమాలజీ విభాగం సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్ ,ఎంటమాలజీ సూపర్ వైజర్ లు కనకయ్య,నరేందర్ రెడ్డి,నర్సింహా గౌడ్ ఈ.ఎఫ్.ఏ అనిల్, ఎంటమాలజి సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు సంతకాల సేకరణ

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘం గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వలన కార్మికుల సమస్యలు పేరుకు పోతున్నాయని, సమస్యల పరిష్కారం కొరకు సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం నుండి కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించి నట్లు యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ తెలిపారు. మంగళవారం ఆయన ఏరియాలోని కాసీపేట 2 గనిని సందర్శించి, కార్మికులకు విషయాలు వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ, సంతకాలు సేకరించారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాలను కార్మికులకు తెలియజేసి, అందులో నుండి కార్మికులకు లాభాల వాటా ప్రకటించాలన్నారు. సిఎంపిఎఫ్ రెండు సంవత్సరాల చిట్టీ లు ఇవ్వలేదని, ఆన్ లైన్ లో ఉన్న తప్పులు సరి చేయాలని కోరారు. 190/240 మాస్టర్లు ఉన్న కార్మికులకు జనరల్ మజ్దూర్ ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్, గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. కార్మికుల సొంతింటి కలను సాకారం చేయాలని, పెర్క్స్ పై ఐటి మినహాయింపు వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల్లో గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇచ్చి, వెంటనే స్ట్రక్చర్ సమావేశాలకు ఆహ్వానించాలని, లేనిపక్షంలో అన్ని యూనియన్లను సమానంగా గుర్తిస్తూ, సమావేశాలు నిర్వహించి, తద్వారా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై సంతకాల సేకరణ అనంతరం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించబోతు న్నామని, ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి డి సురేష్, యూనియన్ నాయకులు శివ లు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి, గ్రామస్థాయికి తీసుకోవాలని బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బీసీ భవనంలో మంగళవారం జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లేషన్ పేరిట బీసీ ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, అందులో ముఖ్యంగా బీసీ జనగణన ఆరు నెలల నిర్వహించి, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 40 శాతం కేటాయిస్తామని, ఆ తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో దాటవేత ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ సైతం గతంలో జరిగిన ఎన్నికల్లో బీసీ ప్రజలకు దేశవ్యాప్తంగా కుల గణన చేస్తామని హామీ ఇచ్చి, ఆ హామీని నిలబెట్టుకోకుండా వంచిందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ కులగణన చేయడానికి ముందుకు రావాల్సిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా కామరెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి డిమాండ్ చేశారు. కుల గణన నిర్వహించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సివస్తే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా 42 శాతం బీసీ ప్రజలకు కేటాయించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి, ఆమోదించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష, జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయడం, ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకపోవడం వంటివి కలవు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వడ్డేపల్లి మనోహర్, గుమ్ముల శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, కర్రి లచ్చన్న, రాజేశం గౌడ్, బుద్ధి చంద్రమౌళి, వైద్య భాస్కర్, చంద్రగిరి చంద్రమౌళి, సాగపురి భీమ్ సేన్, గుంటుక సోమన్న, పాయిరాల రాములు, మొగిలి లక్ష్మణ్ ,జైపూర్ మండల నాయకులు మల్లేష్, గణేష్, వెంకటేష్, బండ సతీష్, రామగిరి రాజన్న చారి, అంకం సతీష్, నెన్నెల మండల నాయకులు దండే భూమన్న, పంపరి వేణుగోపాల్, యువజన నాయకులు చంద్రకాంత్, సలీం లు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, దేశానికి ఎనలేని సేవలు చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ లు తెలిపారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టడం,బ్యాంకులను జాతీయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని కొనియాడారు.దేశంలో పేద ప్రజలు ఉండదనే ఉద్దేశంతో గరీభ్ హటావో నినాదంతో పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్,ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు నెరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఎండి జమీల్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయీం, నాయకులు బూడిద శంకర్, ఎండి సుకూర్, జబల్పూరి నర్సోజీ, బుర్ర ఆంజనేయులు గౌడ్, మహిళా నాయకురాలు నగూరి రాధ, ఇసాక్, జావిద్ ఖాన్, శ్రీనివాస్, అందుగుల లక్ష్మణ్, భూకాల సంతోష్, నిజాం రాజు, విజయ్, సాగర్, పాల్గొన్నారు.

నేషనల్ హైవే పై, అక్రమ నిర్మాణాలు.

అక్రమ నిర్మాణం వెనుక అధికారుల పాత్ర ఎంత.?

నేషనల్ హైవే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణలు

చౌటుప్పల్, ఆగస్టు 20(వార్త మిర్రర్) :

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీగూడెం వద్ద నేషనల్ హైవే పైన నిర్మించిన టాయిలెట్స్ పక్కన రేకుల షెడ్, ని అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని స్థానికులు తెలియజేశారు.నేషనల్ హైవే రోడ్డు పక్కనే, రేకుల షెడ్ ని నిర్మాణం చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు.నేషనల్ హైవే పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిని చర్యలు తీసుకోవాలని స్థానికులు టోల్గేట్ అధికారుల్ని డిమాండ్ చేశారు.రేకుల షెడ్ లో టేబుల్స్ కుర్చీలు, ఉండడం ఆశ్చర్య వ్యక్తం చేశారు. రాత్రిపూట గుట్కాలు, సిగరెట్లు, కూల్ డ్రింక్స్, మద్యపానం, చాయ్, బిస్కెట్, సమోసాలు, తంబాకు వంటివి అమ్ముతూ వ్యాపారం కొనసాగిస్తున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. నేషనల్ హైవే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నేషనల్ హైవే అధికారులు జోక్యం చేసుకొని ఈ అక్రమ నిర్మాణాలను తీసివేయాలని స్థానికులు కోరారు.

అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలి

మాజీ ఎంపీటీసీ గోవిందుల లావణ్య-జలపతి వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 20

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం రైతులందరికి వెంటనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి. పట్టాదారు పాస్ బుక్ ప్రామాణికంగా రైతు రుణమాఫీ చేయాలి. రేష్ కార్డులో పేరు లేదు అని. ఆధార్ కార్డులో పేరు తప్పు ఉన్నది అని, భర్త తీసున్న అప్పును భార్య పేరు మీదికి బ్యాంకు వారు తీసుకున్న రుణాన్ని బదిలీ చేయడం ఇప్పుడు వారి పేరును పట్టా దారు పాసుబుక్ లేదని ఇలా కారణాలు చూపెట్టి రైతులకు రుణమాఫీ చేయక పోవడం చాలా బాధాకరం. ఇప్పుడు దరఖాస్తుల పేరిట కాలయాపన చేయడం తగదు. ఇప్పటికే రైతు భరోసా రాక రైతులు అనేక ఇబ్బందులతో ఉన్నారు. రైతులు రుణమాఫీ పైనా అనేక ఆశలు పెట్టుకున్నారు. కావున వెంటనే రైతులందరికి రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని. రుణమాఫీ కానీ రైతులతో కలిసి గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందల లావణ్య-జలపతి మండల వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచి అనంత రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు సన్మానం

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ గా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న గని మేనేజర్ అల్లావుద్దీన్ ను, అదేవిధంగా గని నూతన మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన గని మేనేజర్ ప్రదీప్ ను మంగళవారం గని పై నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్) ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు జే రవీందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ కార్యదర్శి ఓ రాజశేఖర్, నాయకులు బొడ్డు మల్లేష్, రాజేందర్, రవి యాదవ్, శివ నాయక్, పెండం కృష్ణ సాయి, తోట శ్రీనివాస్, కొప్పు శ్రీనివాస్, మొగిలి, బియ్యాల ప్రశాంత్, గని కార్మికులు పాల్గొన్నారు.

ఏరియా జిఎం జి దేవేందర్ కు సన్మానం

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి ఏరియా నూతన జిఎం గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఏరియా జిఎం జి దేవేందర్ ను మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ క్రీడాకారులు, క్రీడాకారిణిలు, కళాకారులు ఏరియా జిఎం జి దేవేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, క్రీడల సమన్వయకర్త రవికుమార్, జనరల్ కెప్టెన్ టి చిన్నయ్య, వివిధ క్రీడల కెప్టెన్లు, క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేయాలి

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు 20:కీసర మండలం దమ్మాయిగూడ లోని నాసిమ్ చెరువు బఫర్ జోన్ లో చేపడుతున్న స్మశాన వాటిక నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేయాలని జిల్లా యంత్రాంగం స్థానిక దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణిని ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం పలువురు కాలనీవాసులు కలెక్టర్ గౌతమ్ పోట్రూ ,అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా (స్థానిక సంస్థలు),విజయేందర్ రెడ్డిని కలిసి కోర్టు స్టే ఉన్నప్పటికీ నాసిమ్ చెరువులో స్మశాన వాటిక నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా తక్షణమే దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడారు.బఫర్ జోన్ లో ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని సూచించారు. ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు.చెరువు బఫర్ జోన్ ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

POLLING OFFICER -1
POLLING OFFICER -2

మహంత్ అర్జున్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మాజీ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనోవికాస్ పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ, దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దార్శనికత, నాయకత్వాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ అభివృద్ధిలో వ్యవసాయం, రైతుల ప్రాముఖ్యతను రాజీవ్ గాంధీ గుర్తించి, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి, రైతుల జీవనోపాధి మెరుగుపరచడానికి జాతీయ వ్యవసాయ విధానం వంటివి రైతులకు మద్దతు ఇచ్చే విధానాలను ఆయన అమలు చేశాడని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ, రైతుల సంక్షేమానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. మార్కెట్లు, సాంకేతికతను, క్రెడిట్ లకు మెరుగైన ప్రాప్యతతో మరింత స్థిరమైన, లాభదాకమైన వ్యవసాయ రంగాన్ని సృష్టించే దిశగా పనిచేయాలని కోరారు. రాజీవ్ గాంధీ కలలు కన్న విధంగా వ్యవసాయంలో దేశాన్ని ప్రపంచ అగ్రగామిగా మార్చేందుకు, దేశానికి ఉజ్వల భవిష్యత్తును నిర్మించేందుకు కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బేల వేణుగోపాల్ రావు, ఎండి సజ్జు, యువజన నాయకులు ఓరుగంటి సురేందర్, శ్రీరామోజు సాయి తేజ, శ్రీనివాస్, మోహన్, ప్రకాష్, రాజు లు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు 20:భారీ వర్షాల కారణంగా జలమయమైన కాప్రా డివిజన్ సాయి రామ్ నగర్ కాలనీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసర అయితే తప్ప బయటకు రాకూడదు అని ఆయన అన్నారు.ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం ప్రజా ప్రతినిధులు అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అలర్ట్ గా ఉండాలన్నారు. అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ లు,పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలి అని సూచించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానికేశ్వరి నగర్ బస్తీలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 20 ... దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు కమాన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ లాజరస్, అమూల్య శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి, గండికోట వెంకటేష్, లింగయ్య, జైదీప్ తదితరులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను వారు కొనియాడారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం సర్వేల్ గ్రామ శాఖ షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 20 :(వార్త మిర్రర్)యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండల సర్వేల్ గ్రామనికి చెందిన బూస ఝాన్సీ-శ్రీనివాస్ 60000/- చెక్కను ముఖ్యమంత్రి సహాయ నిధి మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సిఫార్సు చేయగా ఈ చెక్కులను సర్వేల్ గ్రామ శాఖ షేక్ షబ్బీర్ మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం గుత్త శేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ వెల్లంకి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మానిపాటి సతీష్ కుమార్, గుజ్జ సింగిల్ విండో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య, వేనుముల శంకర్ రెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ చిలకరాజు రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కోశాధికారి వీరమళ్ళ పెంటయ్య,సర్వేల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క స్వామి, ప్రధాన కార్యదర్శి గుండె రాజేష్,చర్ల మహేష్, కార్యదర్శి సుక్క నర్సింహా,వెల్లంకి శ్రీశైలం,బోయ మధు, నలపరాజు వెంకయ్య, వరికుప్పల యాదగిరి,, బాజ అంజయ్య, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు

ఆదర్శనగర్ డంపింగ్ యార్డును తక్షణమే ఎత్తివేయాలి: ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు 20:ప్రజలను రోగాల బారిన పడేస్తున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను తక్షణం ఎత్తేయాల్సిందే అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు.శ్వాసకోశ,చర్మ సంబంధ వ్యాధులకు కారణం అవుతున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కాప్రా మండల తహసిల్దార్ సుచరిత తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు.నిబంధనలకు విరుద్ధంగా రామ్కీ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శనగర్లో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను రోగాల బారిన పడేలా రామ్కి సంస్థ ప్రతిరోజు ఇష్టానుసారంగా ఆదర్శనగర్లో లారీల కొద్దీ చెత్తను డంపు చేయడం క్షమించరాని విషయం అన్నారు.ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రామ్కీ ప్రతినిధులను హెచ్చరించారు.చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనను ముమ్మరం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,జమ్మిగడ్డ,ఆదర్శనగర్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి,కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్,బిప నవీన్ గౌడ్,రామకృష్ణ,నరేందర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,ఎస్ ఏ రహీం,కొండూరి మురళి పంతులు,షేర్ మణెమ్మ,శోభారాణి,కల్పన,సుజాత, యాదగిరి,సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి,నవీన్,గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తన పేరు చెప్పి దందాలు చేస్తే సహించేది లేదు

-అక్రమ దందాలు చేస్తే చట్టపరమైన చర్యలు

-అధికారులు చట్టప్రకారం విధులు నిర్వహించాలి

-చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి తన పేరు చెప్పుకొని ఎవరైనా భూ దందాలు, అక్రమ దందాలు చేస్తే సహించేది లేదని, చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారుల తమ విధులు నిర్వహించాలని, అక్రమ దందాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.పట్టణంలోని సిఇఆర్ క్లబ్లో మంగళవారం ఆయన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి మందమర్రి అర్బన్, క్యాతనపల్లి అర్బన్, మందమర్రి రూరల్ కు చెందిన 136 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడం జరిగిందని, అదేవిధంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. పట్టణ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయని తన దృష్టికి రావడంతో రెండు కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. అదేవిధంగా రోడ్లకు 80 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులు అందేలా కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి ఇబ్బందులు ఉండవద్దని, ఏమైనా నిధులు అవసరం ఉంటే వెంటనే కేటాయిస్తానని పట్టణ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అనంతరం పట్టణ మున్సిపాలిటీకి 20 లక్షలు విలువ గల రెండు ట్రాక్టర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం మా ద్యేయం. వర్కింగ్ జరలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి కరుణాకర్.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 20 రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణలోచేరెందుకు ఆసక్తి చూపుతున్నారని ఆ సంఘం నాయకులు తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి సత్యనారాయణ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాపట్ల జర్నలిస్టుల్లో కనబడుతున్న ఆదరణ చూసి కుంభకర్ణ నిద్రలో ఉన్న కొన్ని సంఘాల నాయకులు నిద్రలేచి జర్నలిస్టుల చెంతకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల ఐ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో కోరుట్ల ప్రెస్ క్లబ్, మన కోరుట్ల ప్రెస్ క్లబ్ లకు చెందిన సుమారు 40 మంది జర్నలిస్టులు డబ్ల్యూజెఐలోచేరెందుకు నిర్ణయించారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మన కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ డబ్ల్యూ జే ఐ లో తమ చేరికను ప్రకటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ నాయకుడు కరుణాకర్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాలు జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాలు గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు తీసుకురాలే కపోయాయని విమర్శించారు. గ్రామీణ జర్నలిస్టుల వేతన వ్యవస్థ గురించి ఊకదం పుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు తమ సంపాదకత్వంలో, నేత్రుత్వంలో ఉన్న పత్రిక ల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వేతన వ్యవస్థను ఎందుకు అమలు చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే విధంగా సంక్షేమ, ఇతర పథకాల అమలుకు సంబంధించి సమగ్ర విధానం రూపొం దించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రాష్ట్రంలో సంఘాల గుత్తాధిపత్య ధోరణికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలోని యావత్ జర్నలిస్టులు ఒకే సంఘం గొడుగు నీడలో లేరనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ జర్నలిస్టుల వృత్తి భద్రత, ఆరోగ్య బీమా, అక్రిడిటేషన్లు నివేషణ స్థలాల విషయంలో, కలిసి వచ్చే అన్ని సంఘాలతో కలిసి ఉచ్చమించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అక్రిఫికేషన్ల విషయంలో ఇటీవల రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం గౌరవించాలని, జర్నలిస్టుల అక్రిడేషన్ల విషయంలో మీడియా అకాడమీ పెత్తనానికి స్వస్తిపలకాలని, చిన్న, మధ్య తరహా పత్రికలకు న్యాయం జరిగేలా సమాచార మంత్రిత్వ శాఖ నేరుగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపెల్లి రమణ, నటరాజ్,విజయ్ పాటిల్, శంకర్,నాగరాజ్,గంగాధర్ కొటేస్ ,ప్రేమ్, పాత్రికేయులు పాల్గొన్నారు

రాచకొండ రైతులను ఇబ్బందుల గురి చేయొద్దు

డీఎఫ్ఓ కు, విద్యుత్ జిల్లా ఎస్ఈ కి వినతి పత్రం అందజేసిన - కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపూర్, ఆగస్టు 20(వార్త మిర్రర్):అటవీ భూముల పై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు రాచకొండ లో రైతులను ఇబ్బందులకు గురి చెయ్యొద్దని అని జిల్లా అటవీశాఖ అధికారి పద్మజా ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ కోరారు.ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కెసిఆర్ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అటవీ భూమి సమస్యలపై నూతన ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. గతంలో వేసుకున్న బోర్ల బావి నీళ్లు అడుగంటి పోవడంతో కొత్తగా బోర్లు వే సుకోవడానికి సహకరించాలని కోరారు. ఫారెస్ట్. రెవిన్యూ భూమి సరిహద్దు వివాదాలను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీఎఫ్ఓ కు వినతి పత్రం అందజేశారు. ఐలయ్య యాదవ్ తో పాటు రాచకొండ మాజీ సర్పంచ్ కాట్రోతూ సాగర్. నాయకులు జక్కలి విక్రమ్. వలిగొండ మాధవ్. నల్లవోతు నరసింహ ఉన్నారు లచ్చమ్మ గూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పూర్తి చేయాలి ".లచ్చమ్మ గూడెం లొ అసంపూర్తిగా ఉన్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా విద్యుత్ ఎస్ ఈ శ్రీనాద్ ను ఐలయ్య యాదవ్ కోరారు. గత సంవత్సరం లో ప్రారంభమైన సబ్ స్టేషన్ పనులను నిధులు లేని కారణంగా నిలిపివేశారని తక్షణమే మళ్లీ పనులను ప్రారంభించి పూర్తి చేసి నాణ్యమైన విద్యుత్ ప్రజలకి ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని తొందర్లోనే సబ్ స్టేషన్ పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని ఎస్ ఈ శ్రీనాథ్ తెలిపారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కరెంట్ ఎస్ ఈ శ్రీనాథ్ కు అందజేశారు..

విద్య నేర్పిన గురువుకు చేయూత.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 20 రాయికల్ మండలం మూటపెల్లి గ్రామం లో చిన్ననాటి గురువు మారంపెల్లి నర్సయ్య దీన పరిస్థితికి చలించిన పూర్వ విద్యార్థులు (7వ తరగతి 2000-2001 బ్యాచ్) ఉపాధ్యాయునికి కావాల్సిన 20వేల విలువగల నిత్యావసర వస్తువులు, బియ్యం, సిలిండర్ పప్పులు, సబ్బులు, కూరగాయలు, బట్టలు, నగదును సహాయంగా అందించడం జరిగింది. మారంపెల్లి నర్సయ్య మూట పెల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటరీగా పనిచేశారు. ఇట్టి కార్యక్రమాల్లో విద్యార్థులు బండి దిలీప్, గుండ సురేష్, దాసరి రాజేందర్, బట్టు భూమేష్, మధసు లక్ష్మి నరసయ్య, ముకుంద భరత్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి పాల్గొన్నారు.

నగరంలో కురిసిన భారీ వర్షం నేపథ్యంలో హుస్సేన్ సాగర్ పరిస్థితిని తెలుసుకున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 20..

నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హుస్సేన్ సాగర్ గే గేట్ల వద్ద జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ నియర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కలిసి హుస్సేన్ సాగర్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ డి పి ఎస్ ఇ శంకర్ రావు, డి ఈ జగదీష్, ఏ ఈ జ్యోతిర్మయి, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య చైర్మన్ గా గుత్త అమిత్ రెడ్డి

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఆగస్టు 20.. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్(విజయ డైరీ) నూతన చైర్మన్గా గుత్త అమిత్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రెటరీ శాంతకుమారి గుత్త అమిత్ రెడ్డిని చైర్మన్ గా నియమిస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా అమిత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రామంతాపూర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం

శంకర్పల్లి: ఆగస్టు 20: (వార్త మిర్రర్): శంకర్పల్లి మున్సిపల్ పరిధి రామంతపూర్ ఏడవ వార్డులో గల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా జరిగింది. ప్రముఖ వ్యాపారస్తుడు పెద్ది వినోద్ కుమార్, శిరీష దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఆగస్టు 20.... మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం లో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అందిం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఒక శక్తివంతమైన దార్శనికుడు, దేశాభివృద్ధికి నూతన దిశా నిర్దేశకులు, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కలలు కనిన ఆలోచనలు మరియు చర్యలు భారతదేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయన్నారు .యువతలో నూతన ఉత్సాహాన్ని నింపి, దేశాన్ని సాంకేతిక, విజ్ఞాన రంగాలలో ముందుకు నడిపిన మహానేత రాజీవ్ గాంధీ అన్నారు. ఆయన ఆశయాలను గౌరవిస్తూ, భారతదేశం యొక్క సామరస్యత, శాంతి కోసం కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన మార్గంలో నడిచి, భారతదేశం ఉన్నత స్థాయిలో నిలవాలని సంకల్పిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండపనిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలి.. ఓయూ డివిజన్ ఏసిపి జగన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 20.. గణేష్ మండపనిర్వహకులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఓయూ ఏసిపి జగన్ సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ హెూమ్ లో మంగళవారం డివిజన్ స్థాయి గణేష్ మండప నిర్వాహకులతో ఓయూ, నల్లకుంట పోలీసులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ జగన్ మాట్లాడుతూ మండప నిర్వాహకులు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రిసిటీ, ఫైర్ అనుమతులు కూడా తప్పనిసరి అని తెలిపారు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మండప నిర్వహకులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఇన్స్ పెక్టర్ రాజేందర్, నల్లకుంట ఇన్స్ పెక్టర్ జగదీష్, ఓయూ ఎస్సైలు కాశి,షరీఫ్ నల్లకుంట ఎస్సై శ్రీనివాస్ తో పాటు పలువురు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడవద్దు రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 20వివిధ కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతులు ఆధైర్య పడోద్దని రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్టేశ్వర్ అన్నారు. మంగళవారం రోజున రాయికల్ మండల%శీ% లోని అల్లీపూర్ రైతువేదిక లో రుణమాఫీ కానీ రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందరికీ రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకున్నదని తప్పులు సరి చేయడానికి త్వరలోనే ఆప్షన్ రాబోతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం నుండి అవకాశం రాగానే రైతుల పేర్లు సరిచేసి రుణమాఫీ కానీ రైతుల అందరికీ కూడారుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రుణమాఫీ కానీ రైతులు కొందరు ఈ సందర్బంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ లు సౌందర్య, పద్మావతి, సృజన, మాతాయి రాజ్, సిబ్బంది మరియు అల్లీపూర్, కిష్టంపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీరియల్ యాక్టర్ లక్ష్మి పూజలు

శంకర్‌పల్లి: ఆగస్టు 20: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వశతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం కలిసుందాం రా, సాధన, కుంకుమ పువ్వు, అమ్మాయి గారు సీరియల్ యాక్టర్ లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి సాయి శివ ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం తన జన్మ ధన్యమైందని ఆమె అన్నారు. మిస్టర్ బచ్చన్, స్కంద, తమ్ముడు, సోగ్గాడు చిన్నినాయన, యాత్ర 2, సినిమాల్లో నటించానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్ ఆమెకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ కార్యదర్శి జనార్దన్, కమిటీ సభ్యులు హనుమంతు పాల్గొన్నారు.

రామప్ప శిల్పకళ వైభవం అద్భుతం.

రూ.90 కోట్ల నిధులతో శృతి వనం ఏర్పాటుకు ప్రతిపాదనలు.

అన్ని హంగులతో రామప్ప రిజర్వాయర్ అభివృద్ధి.

పర్యాటక ప్రాంతాలలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం.

పర్యాటకంనకు అత్యధిక నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం.

అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్న కాకతీయ కట్టడాలు.

మంత్రి జూపల్లి కృష్ణారావు.

వెంకటాపురం, ఆగస్టు 20,వార్త మిర్రర్, ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తుందని, జిల్లాలోని కాకతీయ కట్టడాలు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రానున్న రోజులలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారిపోతుందని అభిప్రాయపడ్డారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా

ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎనమిది వందల సంవత్సరాల క్రితం నిర్మించిన రామప్ప ఆలయం నేటికి చెక్కుచెదరకుండా ఉందని, అప్పటి కాకతీయులు వారి మేధస్సును వినియోగించి భారీ రాయిలతో శిల్పాలను చెక్కి అద్భుతంగా అమర్చారని ఇలాంటి కట్టడాలు నేటి సమయంలో కట్టను ఎవరి తరం కాదని అన్నారు. ఇక్కడి ప్రాంతంలో పర్యటించే పర్యాటకులకు కనీస వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో చర్యలు తీసుకుంటున్నామని, రామప్ప సరస్సులో నీరు సమృద్ధిగా ఉండటం సంతోషకరమని అన్నారు. ప్రతి నెలలో ఎమ్మెల్యే లు, మంత్రులు ఒక్కసారైనా పర్యాటక ప్రాంతాల్లో పర్యటించాలని దీంతో మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని అన్నారు. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను జాతీయ అంతర్జాతీయ గుర్తింపు పొందడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం ద్వారా మంత్రికి నివేదిక సమర్పించడం జరిగిందని, 14 సంవత్సరాల క్రితం లక్నవరంలో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయడంతో పర్యాటకులను అత్యధికంగా ఆకర్షిస్తుందని అదే తరహాలో రామప్ప సరస్సులో ఉయ్యాల వంతెన ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. రామప్ప ప్రాంతంలో ప్రసాద్ పథకం ద్వారా పనులు కొనసాగుతున్నాయని, గోదావరి పరిహాక ప్రాంతాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు ఉండగా, మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ ప్రాంతంలో స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. రామప్ప లో పర్యాటకులకు అన్ని వసతులు కల్పించడంతో పాటు రిజర్వాయర్ ను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ములుగు జిల్లాల్లో అందమైన అడవులు , పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, గోదావరి పరివాహక ప్రాంతాల చుట్టూ ఉన్న కట్టడాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక శాఖను అద్భుతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి నివాళ్లు అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

మంగపేట, ఆగస్టు 20 వార్త మిర్రర్, మంగళవారంరోజు ములుగు జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం డి చంద్ పాషా ఆధ్వర్యంలో భారత రత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ విచ్చేసి కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ....ఐరన్ లేడీ అఫ్ ఇండియా దివంగత ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరమ్మ మూడవ కుమారుడు రాజీవ్ గాంధీ 1984 అక్టోబర్ 31 న తల్లి మరణం తో ఉత్తర ప్రదేశ్ నుండి అమేది లోక్ సభ పార్లమెంట్ నియోజకవర్గం నుండి 1981 లో పోటీ చేసి ఎన్నిక అయ్యారు తల్లి మరణం తో కాంగ్రెస్ పార్టీ తన భుజస్కంధాలపై వేసుకొని 1984 లో దేశ భవిష్యత్తు కోసం 40 సంవత్సరాల వయసులోనే భారతదేశ ప్రధానమంత్రిగా అతిపిన్న వయసుకుడు చరిత్రలోకి ఎక్కారు, తదుపరి ఎన్నికలలో అత్యధిక స్థానాలలో అత్యధిక మెజారిటీ మెజారిటీని సాధించి రెండవ సారి ప్రధానమంత్రి అయ్యారు ,రాజీవ్ గాంధీ ప్రభుత్వ%శీ% లో ఆధునీకరణ, ఉదారికరణ పై దృష్టి సారించింది మొదటిసారిగా కంప్యూటర్లు,టెలి కమ్యూనికేషన్ వంటి రంగాలలో ఆయన అనేక ముఖ్యమైన సంస్కరణ ప్రవేశపెట్టాడు రాజీవ్ గాంధీ ని భారత దేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు, దేశంలో కంప్యూటరైజేషన్ , టెలి కమ్యూనికేషన్ విప్లవం యొక్క ఆయనకే చెందుతుందని, స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేసిన ఘనత ఆయనకే చెందు తుందని, ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల కు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు

వేసే హక్కును కల్పించారు, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతనలో ఎన్నో చేసిన ఘనత ఆయనకే చెందుతుందని , 1991 లో మే 21న రాజీవ్ గాంధీ తమిళనాడులో శ్రీ పేరంబుదుంబూరు లో ఎన్నికల ప్రచారంలో ప్రచారం చేస్తున్న సందర్భంలో బాంబు దాడిలో స్వర్గస్తులైనారు దేశం కోసం ప్రణాలచ్చిన కుటుంబ ఒక్క గాంధీ కుటుంబం మాత్రమే అని రాజీవ్ గారికి ఘనంగా నివాళ్లు తెలిపారు ఈ కార్యక్రమం లో..కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,జడ్పీటీసీ నామకారం చంద్ గాంధీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు నల్లెల భారత్, బండి శ్రీను వారితో పాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

NAARI NYAY SAMMAAN SAMAROH

భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార రాజీవ్ గాంధీ: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు భీమ్ భరత్

మొయినాబాద్: ఆగస్టు 20: (వార్త మిర్రర్): భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహెూన్నత వ్యక్తి, భారతరత్న, మాజీ ప్రధానిరాజీవ్ గాంధీ అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు భీం భరత్ అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మొయినాబాద్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమ్య రెడ్డి, చేవెళ్ల మహిళా అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి, మొయినాబాద్, శంకర్‌పల్లి మండల అధ్యక్షురాలు కావ్య, నాగమణి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షురాలు అమృత, సుశీల, జిల్లా పుష్పమ్మ, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ పుష్ప, శ్రీలత, అండాలు, సరస్వతి పాల్గొన్నారు.

మోకిల తాండ ప్రాథమిక పాఠశాలకు సి సి కెమరాలు అందజేసిన వర్త్య బాబు నాయక్.

శంకరపల్లి :ఆగస్ట్ 20: (వార్త మిర్రర్) మోకిల తండా ప్రాథమిక పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులను సమకూర్చుతున్న గ్రామ/ తాండ వాసి వర్త్య బాబు నాయక్ సోమవారం పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా బాబు నాయక్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాలుగా రక్షణగా ఉండడం కోసం అలాగే పాఠశాలలో సాయంత్రం వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఉండడాని కోసమై ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి సంకల్పించానని తెలియజేశారు. పాఠశాల లో గ్రామంలోని ఎంతోమంది యువకులు తమ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం మంచి పరిణామం అటువంటి మొక్కలు ఎదగకుండానే తుంచి వేయడం జరుగుతూ ఉన్నది. అలాంటివి ఇకముందు జరగకుండా ఈ సీసీ కెమెరాలు ఎంతగానో దోదపడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామంలోని యువకులు మన గ్రామ పాఠశాలలోని సమస్యలు తెలుసుకొని కనీస వసతుల కల్పనకు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. తనవరకు పాఠశాలకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులను దశలవారీగా చేపడుతానని.. పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపునకు, విద్యార్థులలో క్రమశిక్షణకు, విద్యార్థులు అన్ని రంగాల్లో మంచిగా రాణించేందుకు తన వంతు సహకారం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువకులు సోమలానాయక్, సురేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

ఓయూలో ఘనంగా ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి జన్మదిన వేడుకలు

విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన కొత్తపల్లి

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఆగస్టు 20.. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి జన్మదిన వేడుకలు ఓయూ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి జన్మదిన సందర్భంగా ఓయూ జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల వద్ద పెద్ద ఎత్తున విద్యార్థులు కొత్తపల్లి తిరుపతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థులు జోషి, పులిగంటి సురేష్, భీమ్రావు నాయక్, పులిగంటి వేణు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

పొంగి పొర్లుతున్న ఫతేపూర్ మూసి వాగు

శంకర్‌పల్లి : ఆగస్టు 20:(వార్త మిర్రర్)

శంకర్‌పల్లి మండల పరిధిలోని టంగటూరు, ప్రొద్దుటూరు, మునిసిపల్ పరిధిలోని ఫతేపూర్ వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షం కారణంగా టంగటూరు, ప్రొద్దుటూరు, ఫతేపూర్ వాగులోకి వరద నీరు భారీగా చేరుతోంది. టంగుటూరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలోకి వరదనీరు భారీగా చేరి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాగుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గ్రామ పంచాయతీ, మునిసిపల్ సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కురుస్తున్న వర్షాలకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాగు వద్ద ప్రజలు, యువత సెల్ఫీలు దిగి ముచ్చట పడుతున్నారు.

ఐటి రంగానికి పునాదులు వేసిన మహానీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ.

-రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య

మంగపేట, ఆగస్టు 20, వార్త మిర్రర్ ,మంగపేటమండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలోమంగళవారం రోజు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ఆధునిక భారత కీర్తి ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారని సూర్య కొనియాడారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల కార్యకర్తలు అభిమానులు యువజన నాయకులు పాల్గొని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను విజయవంతం చేశారు

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

చినుకని మల్లేష్ యాదవ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 20

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ మండలంలోని అన్నీ గ్రామలలో శ్రీ కృష్ణాజన్మాష్టమి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున స్వామి దేవాలయ అధ్యక్షులు ఆవుల ఏసు యాదవ్, యాదవ సంఘం సీనియర్ నాయకులు నల్ల పర్వతలు యాదవ్, ప్రధాన కార్యదర్శులు గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మార్గం నర్సింహా యాదవ్ నాయకులు మెండే బుచ్చయ్య యాదవ్, నల్ల గణేష్ యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో మంత్రుల పర్యటన సక్సెస్

- కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి..
- రూ.12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి
- బుగులోని గుట్ట, పాండవుల గుట్టలను కలుపుకుని ఎకో టూరిజం హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్న మంత్రి..
- గణపసముద్రం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న మంత్రి

భూపాల్ పల్లి, ఆగస్టు 20, వార్త మిర్రర్ రేగొండ మండలం/కొత్తపల్లిగోరి మండలం/గణపురం మండలం:లిఈరోజు భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కే.ఆర్ నాగరాజు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి ల పర్యటన సక్సెస్ అయింది. ముందుగా రేగొండ మండలంలోనికొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు, నాయకులు మంత్రికి పూర్ణకుంభం, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ అధికారులు మంత్రికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం రూ.12.15కోట్లతో చేపట్టనున్న కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు మంత్రి టెంకాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తుల సౌకర్యాలను మెరుగుపరుస్తామని మంత్రి అన్నారు. పర్యాటక శాఖ ఆద్వర్యంలో భక్తుల కోసం వసతి సదుపాయాలు కల్పిస్తామని, దీనికి సంబంధంచిన ప్రతిపాదనలు త్వరితగతిన అందించాలని అధికారులను మంత్రిని ఆదేశించారు. చివరగా ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి చిత్ర పటాన్ని మంత్రులకు అందజేశారు. అనంతరం కొడవటంచ నుండి రేగొండ, జగ్గయ్యపేట గ్రామం మీదుగా శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి గుట్టకు చేరుకుని అక్కడ గుట్టలను పరిశీలించారు. అనంతరం పాండవుల గుట్ట కి చేరుకుని అక్కడ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో మంత్రి పాల్గొని మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. అజ్ఞాత వాసం చేసిన చారిత్రాత్మకత కలిగిన ప్రాంతం పాండవుల గుట్టలని, ఆదిమ మానవులు వేసిన చిత్రాలు నేటికీ ఈ గుహలో ఉన్నాయని, ఇది ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతమని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుమారు రూ.8 కోట్లతో పాండవుల గుట్టలను అభివృద్ధి చేయాలని మంత్రిని కోరగా, త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దేశం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టవలసి ఉందని మంత్రి అన్నారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పర్యాటకులకు శాశ్వత, తాత్కాలిక మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని కోరారు.అదేవిధంగా రోప్ వే, ట్రెక్కింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖల మంత్రులు ద్వారా రహదారి కనెక్టివిటీ కూడా ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఇక్కడికి పర్యాటకులు రావడానికి అన్ని రోడ్లను డెవలప్ చేసేలా చూస్తానని మంత్రి అన్నారు. అనంతరం గణపురం మండలం మైలారం గ్రామంలో పర్యాటక శాఖ వారు ఏర్పాటు చేసిన సున్నపు గుహల ఛాయా చిత్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు కట్టపై పరిశీలించారు. చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని మంత్రి సంబంధిత అధికారులను కోరారు. అనంతరం కోటగుళ్లకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడి నుండి మంత్రులు ములుగు జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. మంత్రుల పర్యటనను సక్సెస్ చేసిన ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్యే పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

టెక్నాలజీ రంగానికి పునాదులు వేసిన గొప్ప నేత దివంగత రాజీవ్ గాంధీ ....డాక్టర్ లోకేష్ యాదవ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 20... ఐటి రంగానికి పునాదులు వేసిన మహానీయుడు, దేశాన్ని అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ధ్రువతార మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ అని టిపిసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లోకేష్ యాదవ్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ 80 వ జయంతి సందర్భంగా మంగళవారం గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి లోకేష్ యాదవ్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన దేవాలయ ధర్మకర్తలు బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్ట్ 20

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతుల 30వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ వెంకటరమణ శర్మ గార్లచే వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వారి దాంపత్య జీవితం నిన్ను నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పులతూగాలని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో వారి పేరున గోత్రనామార్చన నిర్వహించడం జరిగింది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులను దేవాలయ కమిటీ సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలత శ్రీనివాస్ చారి, తూర్పాటి నరసింహ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రాంతంలో ఉన్న అన్ని దేవాలయాల అభివృద్ధి కొరకు తాను పనిచేస్తానని ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది.

ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును అందుకున్న ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ ను సన్మానించిన కామిశెట్టి భాస్కర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 20

చౌటుప్పల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కాట్రగడ్డ శ్రీనివాస్ కి కేంద్ర ప్రభుత్వంచే ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ 18వ వార్డు కాంగ్రెస్ నాయకులు కాట్రగడ్డ శ్రీనివాస్ ని శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది.కాట్రగడ్డ శ్రీనివాస్ కు ఉన్నత స్థాయికి పదవులు పొందాలని ప్రజాసేవ చేయాలని ఆశిస్తున్నామని కామిశెట్టి భాస్కర్ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో చింతల సాయిలు,కాసోజు లింగాచారి కాసోజు గోవర్ధన చారి,తూర్పాటి శంకర్,కాసోజు మధు, ఓలందాస్, యోగేష్, ఎండి యూసుఫ్, బొజ్జ రాజు, తదితరులు పాల్గొన్నారు..



దోమల నివారణ చర్యలు చేపట్టాలి

మందమర్రి ఆగస్ట్ 20: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి యాజమాన్యం గతంలో కార్మిక కాలనీలలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టే వారిని, ఇటీవల కాలంలో చేపట్టడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఏరియా అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా కార్మిక కాలనీలలో దోమలు ఎక్కువగా పెరగడం వలన కార్మికులు, వారి కుటుంబాలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారిన పడి, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల నివారణకై కార్మిక కాలనీలో ఫాగింగ్ చేపట్టాలని, డ్రైనేజీ కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి యాజమాన్యం కేవలం ఉత్పత్తి పైనే కాకుండా కార్మిక కాలనీలలో ఇబ్బందులు రాకుండా శానిటైజేషన్ చేయడం, కార్మిక కాలనీలకు సరఫరా చేసే మంచినీటిని ఫిల్టర్ చేసే ఫిల్టర్ బెడ్ లలో సమయానికి ఇసుకను మార్చడం వంటి సంక్షేమ చర్యలు చేపట్టాలని కోరారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘం గుర్తింపు పత్రం తీసుకొని ఉంటే, ఇలాంటి విషయాలపై యాజమాన్యంతో చర్చలు జరిపేవారు అని, వారు గుర్తింపు పత్రం తీసుకోకపోవడంతో కార్మికులే కాకుండా కార్మిక కుటుంబాలు సైతం ఇబ్బందులు పడుతున్నాయని, సింగరేణిలో ఎన్నికలు జరిగిన కార్మికులకు, కార్మికుల కుటుంబాలకు మేలు జరగలేదని ఆరోపించారు. గెలిచిన సంఘాలు కాల పరిమితికై పట్టింపులకు పోకుండా, గుర్తింపు పత్రం తీసుకొని, యాజమాన్యంతో సమస్యలపై చర్చించి, వాటి పరిష్కరించాలని సూచించారు.

ఐలాపురం గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం

మిర్యాలగూడ , ఆగస్టు 20:–(వార్త మిర్రర్)మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిద్ మంగళవారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో విష జ్వరాలతో గ్రామస్తులు బాధపడుతుండడంతో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశామన్నారు. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి చికిత్స చేశారు. ఐలాపురం గ్రామపంచాయతీలో వాడవాడ తిరిగి గ్రామంలో పరిశుభ్రత పాటించకపోవడం ఆపరిశుభ్రంగా ఉండడం వలన విష జ్వరాలు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతను పాటించే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఐలాపురం గ్రామపంచాయతీలో విష జ్వరాలు తగ్గేంతవరకు గ్రామంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ ఎస్కే మొయిద్ తెలిపారు. కార్యక్రమంలో తేజవత్ ధర్మ, బానవత్ కాంతమ్మ, బాణవత్ సైద, గ్రామ పెద్దలు, హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళా మృతి

కల్వకుర్తి, ఆగస్టు 20, వార్త మిర్రర్ : జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు పి.పాండు గౌడ్ మాతృమూర్తి పి. దాధమ్మ గౌడ్ (80), మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో ఆమెకు చికిత్స అందించారు. ఆరోగ్యం సహకరించక ఈరోజు మరణించినట్లు తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె అనంత లోకాలకు వెళ్లడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె వ్యవసాయ పొలంలో అంతిమ దహన సంస్కారాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆమెకు చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు.


పశ్చిమ బెంగాల్ లో మహిళా డాక్టర్ ని హత్యాచారం చేసి హత్య చేసిన
దుండగలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ
WE WANT JUSTICE
జ్వాలా చారిటబుల్ ట్రస్ట్
& మంగపేట మండల RMP సంగం ఆధ్వర్యంలో ర్యాలీ

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లో మహిళా వైద్యురాలిపై హత్యాచారం చేసి చంపిన దుండగులను కఠినంగా శిక్షించి ఉరితీయాలని వైద్యురాలు ఆత్మకు శాంతి కలగాలని ర్యాలీ

మంగపేట, ఆగస్టు, 20, వార్త మిర్రర్ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మరియు మంగపేట మండల %=వీ% ల సంగం ఆధ్వర్యంలో ఈ రోజు మంగపేట మెయిన్ సెంటర్ నుంచి తెలంగాణ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కారిక్రమం లో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేశ్ %=వీ% ల సంగం మండల అధ్యక్షులు పరిమల్ల శ్రీధర్ జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాస్ మండల కార్యదర్శి %=%. రవిందర్ %=వీ% లు నరేష్,రాజేష్,కొమురయ్య, రవి జ్వాలా ట్రస్ట్ ఉపాధ్యాక్షులు కస్పా ముకుందం గౌరవసలహాదారులు సయ్యద్ బాబా కొమరం సందీప్ ట్రస్ట్ సభ్యులు మనోజ్,సాయితేజ,నితిన్, వంశీ, బాలాజీ,మనిదీప్, పండు,రామకృష్ణ, ఫ్రెమ్ కుమార్,రువిత్ మరియు మిగతా సభ్యులు పాగొన్నారు

పంటలపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

మిర్యాలగూడ , ఆగస్టు 20:–(వార్త మిర్రర్) మిర్యాలగూడ రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు చీడపీడలపై , వరి పైరుపై వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వానాకాలం సీజన్ పంటలకు వ్యాపించే తెగుళ్ల నివారణోపాయాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.నాగమణి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ప్రవీణ్ రైతులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, వెంకటరెడ్డి రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

కవితకు బెయిల్ ఇప్పిస్తోంది కాంగ్రెస్సే.

ఆమె బెయిల్ ఇవ్వాలని అభిషేక్ సింఘ్వియే కోర్టులో వాదిస్తున్నారు ఇదిగో ఆధారం

అందుకే సింఘ్వీని తెలంగాణ నుండి రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేయిస్తున్నారు

ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ ఆగస్ట్ 20 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు విన్పిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వీకి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభుత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యనించారు.ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ సమీపంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నా. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడింది. కాంగ్రెస్ నేతలే కేసీఆర్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నాడు. ఇదిగో ఆధారం.... (ఆధారం చూపుతూ..). అభిషేక్ సింఘ్వీ పెద్ద వకీలు. అనుభవజ్ఞుడు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్ లో గట్టిగ వాదిస్తడని అనుకున్నా. కానీ తీరా చూస్తే... లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవిత కు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నడు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలే...ఇన్నాళ్ళు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం... జైలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జైలుకు పంపలేదు? ఎందుకంటే కాంగ్రెస్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు. రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తు కల్ల. బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ. ఆ పార్టీతో పొత్తు ఉండదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. కాబట్టి కాంగ్రెస్ లోనే బీఆర్ఎస్ విలీనం తథ్యం. అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ బీజేపీ మాత్రమే. అయితే బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నయి. మేం 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిలదీస్తుంటే... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజీవ్ గాంధీ విగ్రహం పేరుతో లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నయి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెబుతారు. బీజేపీయే కవితకు బెయిల్ ఇప్పిస్తోందని చెప్పడం దుర్మార్గం. బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం? కాంగ్రెస్ మాదిరిగా కోర్టులో కవిత బెయిల్ కోసం వాదిస్తున్నమా? బెయిల్ ఇచ్చేది కోర్టులు. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. ఇది ఏ మాత్రం సరికాదని హెచ్చరిస్తున్నా.. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్రం ఇప్పటికే స్పందించింది. నేను కోరేదొక్కటే హిందూ సమాజం జాగ్రుతం కావాలి. జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలి. హిందూ సమాజమంతా సంఘటితం కావాలి.

చిత్ర పరిశ్రమకు అనువైన ప్రాంతం ఉత్తరాంధ్ర

జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం వార్త మిర్రర్ సినీ కళాకారుల సమస్యల పరిష్కారానికి, వారికి చిత్రాలలో అవకాశాలకు ప్రోత్సహించేలా తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (టీమా) పనిచేయాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. చిత్ర సీమకు అనువైన ప్రాంతంగా ఉత్తరాంధ్ర పేరు పొందిందని పేర్కొన్నారు. విశాఖ నగరంలో అక్కయ్యపాలెం, జగన్నాథపురంలో తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఉత్తరాంధ్ర కార్యాలయాన్ని గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు సినీ పరిశ్రమకు పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అనేక మంది కళాకారులు సినీ పరిశ్రమలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. కొత్తగా సినీ రంగంలో అడుగు పెట్టాలనుకుంటున్న ఉత్తరాంధ్ర కళాకారులను స్థానిక సినీ అసోసియేషన్ లు సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సినీ పరిశ్రమకు సంబంధించి అన్ని హంగులతో ఈ కార్యాలయాన్ని తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పి.వెంకట్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ బెల్లం జయ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కృష్ణకిషోర్ లతో పాటు ఇతర ప్రతినిధులను గంట్ల శ్రీనుబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఉపాధ్యక్షులు పాండురంగ విటల్, ఒంగోలు ఉపాధ్యక్షులు సతీష్, సంయుక్త కార్యదర్శి ఆర్.ఎం.కే.శర్మ, కార్యనిర్వాహక కార్యదర్శిలు రమేష్ యాదవ్, వెంకట్, విజయ నగరం జిల్లా అధ్యక్షులు గద్దె వరప్రసాద్, లీగల్ అడ్వైజర్స్ మోది రాజేశ్వరరావు, ఈశ్వర్ చంద్రశేఖర్, విశ్రాంతి పోలీస్ అధికారి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల మరియు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ ఆగస్ట్ 20 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని కొంగర రావిరాల సూరం గుట్ట శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేదపండితులు అలయకమిటి సభ్యులు దేవాలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు సబితా ఇంద్రారెడ్డి గారికి అమ్మవారి ప్రసాదాలు ఇచ్చి శాలువతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి, వర్షాలు సమృద్ధిగా కురిచి పాడిపంటలతో చల్లాగా చడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీతోనే దేశాభివృద్ధి ఐటీని దేశ ప్రజలకు రాజీవ్ గాంధీ పరిచయం చేశారు

నాదర్ గుల్ మాతృదేవోభవ అనాధాశ్రమంలో అన్నదానం చేసిన కేఎల్ఆర్

వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్ట్ 20 : బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ లో మాతృదేవోభవ అనాధాశ్రమంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అన్నదానం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... దేశాభివృద్ధి ఐటితోనే సాధ్యమని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ టెక్నాలజీని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో బీజేపీ సర్కార్ చేసింది ఏమీ లేదన్నారు కేఎల్ఆర్. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అనాథల మధ్య జరుపుకోవటం సంతోషంగా ఉందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం నాదర్ గుల్ జెడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. ఈకార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి సహా సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బి. గోవర్ధన్ రెడ్డి, మర్రి హనుమంతరెడ్డి, బంగారు బాబు, పుట్టగళ్ల జగన్, సుభాన్ యాదవ్ తోపాటు కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ ఒన్ టౌన్ సిఐపై వేటు

మిర్యాలగూడ , ఆగస్టు 20:–(వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ ను మల్టి జోన్ కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఒన్ టౌన్ లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని చర్యలు తీసుకోవాలని మల్టి జోన్ ఇన్స్పెక్టర్ ఆదేశించడంతో వెంటనే బదిలీ రెలివ్ చేశారు.

MIRYALGUDA

లారీపై తీసుకున్న అప్పు ఎగ్గొట్టేందుకు యత్నించిన వ్యక్తి అరెస్టు

రూరల్ సీఐ వీరబాబు

మిర్యాలగూడ , ఆగస్టు 20:–(వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ దుర్గనగర్ నివాసి బండారపు నాగార్జున లారీ పై సుమారు 13 లక్షల అప్పును ఎగ్గొట్టెందుకు గాను చేసిన యత్నం విఫలమై కటకటాల పాలయ్యాడు. మిర్యాలగూడ సీఐ కె.వీరబాబు మంగళవారం సాయంత్రం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన నాగార్జున ఇండో స్టార్ ఫైనాన్స్ నుండి ఐదేళ్ల క్రితం సుమారు 13 లక్షల రూపాయల రుణం తీసుకుని, లారీ అద్దె పై నడుపుతున్నాడు. ఫైనాన్స్ వారికి అప్పు ఎగ గొట్టేందుకు లారీని గుర్తు తెలియని ప్రదేశంలో దాచి చోరికి గురైందని ఫైనాన్స్ వారికీ నమ్మించి మరో లారీ కొనవచ్చన్న ఉపాయంతో పథకాన్ని అమలు చేశాడు. కణగల్ మండలంలోని చిన్న మాధరంలోని అల్లుడు బి.అనీల్ బత్తాయి తోటలో పెట్టడాన్నారు. నమ్మదగిన సమాచారంతో తాను ఎస్ఐ కె. నరేష్, ఏఎస్ఐలు రాములునాయక్, ఎస్కే గఫార్ సిబ్బందితో కలిసి బి. అనీల్ తోటకు వెళ్లి రూ.10లక్షల లారీ, 12 లక్షల స్క్రాప్, మొబైల్, స్క్రాప్ పేపర్స్ స్వాధీనం చేసుకున్నామని, నాగార్జునను అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు.

మెగాస్టార్ జన్మదిన వేడుకలు పోస్టర్ ఆవిష్కరణ

– ఈనెల 21వ తేదీ సాయంత్రం నుంచి సాగర తీరంలో అభిమానుల పండుగ

– హాజరవుతున్న ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు

విశాఖపట్నం వార్త మిర్రర్

విశాఖపట్నం : కంచర్ల అచ్యుతరావు ఉపకార ట్రస్ట్ చైర్మన్ మరియు చిరంజీవి యువత విశాఖ జిల్లా ఆధ్వరంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన సాయంత్రం నుంచి సాగర తీరంలో నిర్వహించే వేడుకల పోస్టర్ ను జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన నాయకులు 32 వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు గారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బీ.వీ.రామ్, జనసేన వైద్య విభాగం అధ్యక్షుడు బొడ్డేపల్లి రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అంచలంచలుగా ఎదిగి అశేషమైన అభిమానులను సంపాదించుకున్నారన్నారు. ఈ నేపద్యంలోనే చిరంజీవి పుట్టిన రోజు ఒక వేడుకలా కొనసాగుతుందన్నారు. ఎస్.ఎల్లాజీ రావు, అధ్యక్షులు చిరంజీవి యువత విశాఖ జిల్లా మాట్లాడుతూ ఈ ఏడాది బీచ్ రోడ్డులో అత్యంత ఘనంగా వేడుక నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని.. ఈ వేడుకలకు ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పంచకర్ల రమేష్, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు తో పాటు పెద్ద సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు అభిమానులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు కె ఎల్ ఆర్

తుక్కుగుడా ప్రతినిధి వార్త మిర్రర్ ఆగస్ట్ 20 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తదితరులు. ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికిన అధికారులు ఆలయ నిర్వాహకులు.శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తదితరులు

నగరంలో కురిసిన వర్షాలతో హయత్ నగర్ రహదారులు జలమయం

అనేక కాలనీలు వర్షపు నీటిలో అవస్థలు.

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

నగరంలో కురిసిన భారీ వర్షాలతో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో హయత్ నగర్ ప్రాంతం జలమయంగా మారింది. నేషనల్ విజయవాడ హైవే రోడ్లు జలమయంగా మారాయి. ఆటోనగర్, జి పుల్లారెడ్డి స్వీట్ హౌస్, హైవే బావర్చి, ఇలా అనేక రహదారులు, జలమయం అయినాయి. హయత్ నగర్ ప్రాంతంలోని కొన్ని కాలనీలు. జలమయంగా మారాయి. ఎటు చూసినా నీలే, భారీగా కురిసిన వర్షానికి తెల్లారేసరికి అవాక్కైన ప్రజలు, పొంగిన డ్రైనేజీలు, మునిగిన కాలనీలు, పార్కులు, రహదారులు. ప్రజలు నడవాలన్న, టూ వీలర్ పై వెళ్లాలన్న భయాందోళనకు గురయ్యారు, హయత్ నగర్ ప్రాంతం మొత్తం జలమయంగా మారాయి. పరిస్థితి ఇలా ఉన్న మధ్యాహ్నం నుంచి మళ్లీ వర్షం మొదలవడంతో హయత్ నగర్ ప్రజలు భయాందోళనలో ఉన్నారు.

ప్రజలకు, రైతులకు ఇబ్బంది కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 20:-(వార్త మిర్రర్)మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మిర్యాలగూడ విద్యుత్ శాఖ అధికారులతో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాలు, పట్టణంలోని వార్డులు విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు లేని చోట స్తంభాలు ఏర్పాటు చేయాలని, లో వోల్టేజ్ ఉన్న దగ్గర ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో కరెంట్ షాక్ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా రైతులకు 24 గంటలు విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ రీతిగా ప్రతి ఒక్క అధికారులు సిబ్బంది పని చేయాలని ఆయన కోరారు. సమావేశంలో విద్యుత్ శాఖ డి ఇ శ్రీనివాస సుధీర్ కుమార్, ఎడిఇ కోడిరెక్క రవికుమార్, రవీందర్ రెడ్డిలు, ఎఇ వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అమర్ సింగ్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు గన్నోజు బాబీ దేవ్

కల్వకుర్తి పట్టణము లో నీటికొరతబిప్రధాన రహదారుల వెంట వెలగని వీదిలైట్లు

ప్రమాదకరంగా మారిన వీధి కుక్కలు, కోతుల బెడద- పట్టించు కోని మున్సిపాలిటీ అధికారులు

వార్త మిర్రర్, కల్వకుర్తి: నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ సమస్యల వలయంగా మారిందని, కనీస వసతులైన నీటి సరఫరా, వీది లైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కల్వకుర్తి పట్టణ బి.జె.పి ఉపాధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ ఆవేదన వ్యక్తం చేశాడు. మిషన్ భగీరథ మంచినీరు గత నాలుగు రోజుల నుండి రావడం లేదని, ఇదిలా ఉండగా గత 9 నెలలు గా డ్రైనేజీలు కూడా తీయడం లేదని తెలియ జేయడం జరిగింది. అంతేకాకుండా కల్వకుర్తి లోని ప్రధాన రహదారుల పై వీధి దీపాలు వెలగడం లేదని,మరీ ముఖ్యంగా నాగర్ కర్నూల్ చౌరస్తా నుండి పట్టణం చివరి వరకు రోడ్డు వెంట వీదిలైట్లు లేక ప్రయాణికులు,పాదచారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, దీనితో పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని, అంతేకాకుండా చీకటిగా వుండే పలు ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశాడు.గత తొమ్మిది నెలలుగా కల్వకుర్తి మున్సిపాలిటీ లో అంతర్ యుద్ధం జరుగుతుందని కొన్ని సిసి రోడ్ల విషయంలో కూడా అవకతవకలు జరిగాయని ఆయన తెలిపాడు. ప్రజల సమస్యలు గాలికి వదిలేసి, అధికారం కోసం గొడవలు పడుతున్నారని, ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ అవడంతో వీరి మధ్య సఖ్యత లోపించి, పట్టణ అభివృద్ధిని గాలికి వదిలేసారని బాబీదేవ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వాటిపై దృష్టి పెట్టాలని, ఆయన సూచించాడు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు బృంగి వివేకానంద్, బూత్ అధ్యక్షుడు శశి గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ నరసింహ పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గం

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కి భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కృష్ణ భీం లెటర్ ఐడీ ఇవ్వడం

వార్త మిర్రర్ నవాబు పేట్:-రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీం కోర్టు విభజన నిర్ణయానికివ్యతిరేకంగా "భారత్ బంద్"కు పిలుపునిస్తు వికారాబాద్ జిల్లా అదనపు కలక్టర్ గారికి భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ లెటర్ ఐడీ ఇవ్వడం జరిగింది21 ఆగస్టు 2024నదళిత సంఘం పిలుపునిచ్చిన "భారత్ బంద్"కు భీమ్ ఆర్మీ మరియు ఆజాద్ సమాజ్ పార్టీ (ఏ ఎస్ పి) సంపూర్ణ మద్దతునిస్తున్నాయి.అదే సమయంలో, భారతదేశం అంతటా అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో శాంతియుత నిరసనల ద్వారా జిల్లా మేజిస్ట్రేట్ కు రాష్ట్రపతి పేరు మీద మెమోరాండం సమర్పించాలని భీమ్ ఆర్మీ,మరియు ఆజాద్ సమాజ్ పార్టీ,నాయకులకు, ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది. రేపు జరిగే భారత్ బంద్ ను విజయ వంతం చేయగలరు దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ/ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఈ నెల ఆగస్టు 21 వ తేదీన దళిత సంఘాల ఆద్వర్యంలో దేశావ్యాప్తంగా తలపెట్టిన భారత్ బంద్ కార్యక్రమానికి తమ మద్దతును తెలియజేయమని, ఈ భారత్ బంద్ లో భాగంగా పాఠశాలకు 21/08/2024 న సెలవు దినముగా ముందుగానే ప్రకటించాలని. తెలియజేయుచున్నాము, కావున ప్రతి ఒక్కరూ ఈ శాంతియుత భారత్ బంద్ కు సహకరించగలరని పేరుపేరునా మనవి చేయుచు న్నాము. .అని భీం ఆర్మీ వికారాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు కృష్ణ భీం పేర్కొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి... బీజేపీ డిమాండ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 20... తార్నాక, హబ్సిగూడా, లాలాపెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో అధికారికి డివిజన్ అధ్యక్షుడు రాముపర్మ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రతినిత్యం తార్నాక , హబ్సిగూడా చౌరస్తాలలో ట్రాఫిక్ జామ్ తోపాటు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. హబ్సిగూడా చౌరస్తాలో 10వ తరగతి విద్యార్థిని చనిపోవడం చాలా బాధాకరం..వారి హాత్మకు శాంతిచేకూరాలని బీజేపీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హబ్సిగూడా సిగ్నల్స్ ను తొలగించి యూ టర్న్ ద్వారా వాహనాలను మళ్ళిచాలని కోరారు. నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది కొరతను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెంకటేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి ప్రకాష్ గౌడ్, సుబ్బారావు, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి అనూష, జమ్మికుంట వేణు, శషి, కృష్ణ మూర్తి, నర్సింహ, గోవర్ధన్, ప్రమోద్, కరుణాకర్, బానుప్రకాష్ పాల్గొన్నారు.

कर्मचारी भविष्य निधि संगठन
EMPLOYEES' PROVIDENT FUND ORGANISATION
INDIA
भारत

ఈపీఎఫ్‌లో పెట్టుబడితో కోటి రూపాయల రాబడి.. అసలైన లెక్క ఇదే

ఉద్యోగుల భవిష్య నిధి అంటే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ద్వారా నిర్వహించే పదవీ విరమణ ప్రయోజన పథకం. ఈపీఎఫ్ఓ పథకంలో ఉద్యోగి నిర్దిష్ట కంపెనీలో పనిచేస్తున్న సమయంలో యజమాని, ఉద్యోగి ఇద్దరూ ప్రతి నెలా కొంత మొత్తాన్ని విరాళంగా అందిస్తారు. అది పదవి విరమణ సమయంలో ఉద్యోగి చేతికి వస్తుంది. అయితే ఉద్యోగి తన ఈ సహకారంపై పన్ను ప్రయోజనాలను పొందవచ్చు.ఉద్యోగుల భవిష్య నిధి అంటే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ద్వారా నిర్వహించే పదవీ విరమణ ప్రయోజన పథకం. ఈపీఎఫ్ఓ పథకంలో ఉద్యోగి నిర్దిష్ట కంపెనీలో పనిచేస్తున్న సమయంలో యజమాని, ఉద్యోగి ఇద్దరూ ప్రతి నెలా కొంత మొత్తాన్ని విరాళంగా అందిస్తారు. అది పదవి విరమణ సమయంలో ఉద్యోగి చేతికి వస్తుంది. అయితే ఉద్యోగి తన ఈ సహకారంపై పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పీఎఫ్ వడ్డీ రేటు ఇతర పొదుపు పథకాల కంటే అధికంగా ఉంటుంది. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ ??ఉద్యోగులకు వారి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా ఈపీఎఫ్ఓలో పెట్టుబడి పెడితే రూ. కోటి రూపాయలు ఎలా రాబడి వస్తుందో? ఓ సారి తెలుసుకుందాం.ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం ఉద్యోగులు తమ ప్రాథమిక వేతనం, డియర్ నెస్ అలెవన్స్ (డీఏ)లో 12 శాతం ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్)కి జమ చేయవచ్చు. ఉద్యోగుల వాటాతో సమానంగా యాజమాన్యాలు కూడా 12 శాతం విరాళం ఇస్తారు. అయితే యాజమాన్యం వాటాలో 8.33 శాతం ఉద్యోగుల పెన్షన్ ఫండ్ (ఈపీఎస్)కి, 3.67 శాతం ఈపీఎఫ్‌కి వెళుతుంది. అయితే చాలా మంది ఉద్యోగులకు తెలియని విషయం ఏంటంటే ఉద్యోగులకు వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ (వీపీఎఫ్) ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఈపీఎఫ్ వాటాలో 12 శాతం కంటే ఎక్కువ తీసివేయమని వారి యజమానిని అడగవచ్చు. గరిష్ట వీపీఎఫ్ సహకారం ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో 100 శాతం వరకు ఉంటుంది. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో మీ స్వచ్ఛంద, ఒరిజినల్ ఈపీఎఫ్ విరాళాలు రూ. 2.5 లక్షలకు మించి ఉంటే మీరు అదనపు మొత్తంపై సంపాదించిన వడ్డీపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది .రూ.25 వేల జీతంలో కోటి రూపాయల రాబడి 25 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి నెలకు రూ. 25,000 ప్రాథమిక వేతనం రూ. 15,000తో సంపాదిస్తున్నాడనుకుంటే జీతం పెరుగుదల కారణంగా ప్రతి సంవత్సరం ఈపీఎఫ్ సహకారం 10 శాతం పెరుగుతూ ఉంటుంది. ప్రాథమిక వేతనం రూ. 15,000 ఉంటే ఈపీఎఫ్ సహకారం కింద నెలకు రూ. 2300 కంపెనీ కట్ చేస్తుంది.

పొగిళ్ల లో ఆంజనేయ స్వామి ప్రభలలో విద్యుత్ షాక్ గురైన గ్రామ ప్రజలు

ముగ్గురు పరిస్థితి విషమం, గాయపడిన వారిని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స

ప్రతి ఏటా శ్రావణమాసం మూడవ మంగళవారంలో ఆంజనేయ స్వామికి ప్రబలు

గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట ఆగష్టు 20 వార్త మిర్రర్ చందంపేట మండలం పోగిళ్ళ గ్రామపంచాయతీలో మంగళవారం నాడు విద్యుత్ షాక్ గురై ముగ్గురు ప్రాణ ప్రాయ స్థితిలో హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం చందంపేట మండలం పొగిళ్ల గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న ఆంజనేయస్వామి ప్రభ ల మహోత్సవ సందర్భంగా పోగిళ్ల గ్రామపంచాయతీలో మంగళవారం నాడు శ్రావణమాసం మూడో మంగళవారం సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున ఎడ్లబండ్లపై ప్రభలను నిర్వహించారు. గ్రామంలో ఆంజనేయ స్వామి ప్రభలను ఏర్పాటుచేసిన సందర్భంలో గ్రామాల్లో మంగళవారం నాడు సాయంకాల సమయాన పెద్ద ఎత్తున భక్తులు ప్రభలను గ్రామం నుండి అంజనేయ స్వామి దేవాలయం కి తీసుకు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా ప్రభలు విద్యుత్ తీగలను తాకడంతో ఒక్కసారిగా గ్రామ ప్రజలు ఉలిక్కిపడ్డారు. ప్రమాదవశాత్తు గ్రామంలో విద్యుత్ తీగలను తాకిన ప్రభల వల్ల గ్రామంలో సుమారుగా 15 మంది విద్యుత్ ఘాతానికి గురయ్యారని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రాణప్రయస్థితిలో ఉన్నటువంటి వారిని దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి దాదాపుగా ఏడుగురిని తరలించగా వారిలో ముగ్గురికి సీరియస్ గా ఉండడంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్టుగా ఆసుపత్రి వైద్యాధికారులు తెలిపారు. మిగతావారు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో, కంబాలపల్లి ప్రాథమిక చికిత్స ఆలయంలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలియజేశారు. ఈ విషయమై బాధితులు ఒక్కసారిగా ప్రభలు విద్యుత్ తీగలు తాకడంతో పెద్ద ఎత్తున గాయాలు అయ్యాయని వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని బాధితులు వాపోయారు. గాయపడిన వాళ్లు పొగిల గ్రామానికి చెందిన జటావత్ కేసి లక్ష్మి తిరుపతి లకు సీరియస్ గా ఉండడంతో హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించినట్లుగా వారు బంధువులు తెలిపారు. మిగతా వారిని చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు వారు తెలియజేశారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ బాధితులను పరామర్శించి వారికి అవసరమైన మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను కోరారు. గాయపడిన వారిని పరామర్శించి వారికి అండగా ఉంటానని బాధితులకు భరోసానిచ్చారు. ఇదే విషయమై విద్యుత్ అధికారులు చరవాణి ద్వారా సమాచారం కోరగా మండల విద్యుత్ అధికారులు స్పందించలేదు.

2 కే రన్ లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి

మంగపేట ఆగష్టు 20, వార్త మిర్రర్,డ్రగ్స్ నిర్మూలనకై ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో మంగపేట పోలీస్, హోప్ ఎన్జీవో సంస్థ సంయుక్తంగా ఆధ్వర్యంలో ఆగష్టు 29న నిర్వహించనున్న 2 కే రన్ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి పిలుపునిచ్చారు. 2 కె రన్ కార్యక్రమానికి సంభందించిన పోస్టర్లను మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి మంగపేట పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై టీ.వీ.ఆర్.సూరి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వలమైన భవిష్యత్ కోల్పోతున్నారని అన్నారు. మత్తు పదార్థాలను సేవించడం వలన కలిగే అనర్థాలపై, ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం కోసం ఆగష్టు 29న మంగపేట మండల కేంద్రంలో నిర్వహించే 2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టీ షర్టు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్, ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించనున్నట్లు ఎస్సై టీ.వీ.ఆర్.సూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యదా?లీద్, సంస్థ బాధ్యులు సుంకోజు ప్రశాంత్, మినాజ్ హుస్సేన్, సయ్యద్ ఫయాజ్, రహమత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో రికార్డు సృష్టించిన దేవరకొండ ఆర్టీసీ డిపో

దేవరకొండ ఆగస్టు 20 వార్త మిర్రర్ :

దేవరకొండ ఆర్టీసీ డిపో "రాఖీపౌర్ణమి" పండుగ సందర్భంగా ఆగష్టు 19 న సోమవారం నడు ఆక్యుపెన్సీ రేషియో(ఓ.ఆర్) లో ఉమ్మడి నల్గొండ రీజియన్ లో మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మంగళవారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా డిపోలో కేక్ కట్ చేసి సంస్థ ఉద్యోగులకు, కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం డీఎం రమేష్ బాబు మాట్లాడుతూ.. రాఖీపౌర్ణమి రోజు 143.74 శాతం ఆక్యుపెన్సీ రేషియో(ఓ.ఆర్)తో రూ.46.78 లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు. 51,095 కిలోమీటర్లు బస్సులు నడిపి 68,457 మంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చినట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ రీజియన్ పరిధిలో 1వ స్థానం, రాష్ట్రస్థాయిలో 5వ స్థానం రావడం సంతోషకరంగా, గర్వంగా ఉందని అన్నారు. డిపోలోని ఉద్యోగులు, కార్మికులు సమిష్టి కృషితో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఇక ముందు కూడా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ.. మంచి ఫలితాలు రాబడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో డిపోను నిలపాలని ఆశిస్తున్నట్లు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ.. దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.